# పచ్చదనం పెంపులో దేశంలోనే అగ్రస్థానం


దేవరకొండ రూరల్ : మైనంపల్లి గ్రామంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

**• ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

చందంపేట, జూన్ 19 : పచ్చదనం పెంచడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని చింత్రియాల, పాలపేడ ప్రాంతాల్లో నిర్వహించిన హరితోత్సవంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పల్లెలు, పట్టణాల్లో హరిత హారం ద్వారా కోట్లాది మొక్కలు నాటారన్నారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవడంతో ప్రస్తుతం పచ్చదనం పరిఢమిల్లుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములయ్యేలా చేస్తూ మొక్కలు నాటేలా కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. రాష్ట్రంలో అటవీ శాతాన్ని పెంచాలన్నదే సీఎం కేసీఆర్ ధ్యేయమని, అందుకే తెలంగాణకు హరిత హారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల కొద్దీ మొక్కలు నాటారని, దాంతో పాటు పల్లెలు, పట్టణాల్లో ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 13.44 లక్షల ఎకరాల అడవి పునరుద్ధరణ, 2.03 లక్షల ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి అయినట్లు పేర్కొన్నారు. హరిత హారం కార్యక్రమం ద్వారా నాటిన మొక్కలు ఇప్పుడు వృక్షాలై నీడను పంచుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవరకొండ ఆర్‌డీఓ గోపీరాం, ఎఫ్‌డీఓ సర్వేశ్వర్, డీఆర్‌ఓ సలేశ్వర్, తాసీల్దార్ దేవదాసు, ఎంపీడీఓ రాములునాయక్, ఎఫ్ఆర్ఓ సుమన్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, అరుణమ్మ, శంకర్‌నాయక్, రమావత్ మోహన్‌కృష్ణ, పాపానాయక్, కేతావత్ శంకర్, బొద్దికూర మహాలక్ష్మయ్య, వడ్త్య బాలు, వాంకుణావత్ బిక్కునాయక్, రాములుగౌడ్, శ్రీదేవి, సైదులు, చంద్రకళ పాల్గొన్నారు.

• దేవరకొండరూరల్ : మండలంలోని మైనంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. మర్రిచెట్టు తండాలో గిరివికాసం పథకం కింద మంజూరైన బోర్ పనులు ప్రారంభించారు. దేవరకొండ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, ఎంపీడీఓ శర్మ, సర్పంచ్ వడ్త్య దీప్లా, ఎంపీటీసీ కొర్ర గౌతమి, నాయకులు ముత్యాల సర్వయ్య, బొడ్డుపల్లి కృష్ణ, ఏపీఓ రాంచంద్రం పాల్గొన్నారు.

## పల్లె పల్లెనా హరితోత్సవం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని క్రీడాప్రాంగణంలో నిర్వహించిన హరితోత్సవంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీతో కలిసి 300 మొక్కలు నాటారు. మండలంలోని కేశ్యాతండాలో సర్పంచ్ రమావత్ జ్యోతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో తాసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేశ్, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ వీరబాబు, కొడిదాల వెంకటయ్య, వరికుప్పల పాండు పాల్గొన్నారు.

• మాల్ : మండలంలోని గొల్లపల్లిలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణావెంకట్‌రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజు, సర్పంచులు, ఎంపీటీసీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

• పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని ఘనపురంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న మొక్కలు నాటారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, సర్పంచ్ తోటకూరి పావనీపరమేశ్, మైనం సంధ్య పాల్గొన్నారు.

• త్రిపురారం : మండల కేంద్రంలోని గిరిజన మినీ గురుకులంలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, గురుకుల టీచర్లు పాల్గొన్నారు. పెద్దదేవులపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బహునూతల నరేందర్, ఎంపీటీసీ అంబటి రాము పాల్గొని మొక్కలు నాటారు.


కొండమల్లేపల్లి : క్రీడ ప్రాంగణంలో మొక్క నాటుతున్న వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్


పెద్దవూర : కోమటికుంట తండాలో మొక్క నాటుతున్న సర్పంచ్ బాణావత్ శంకర్ నాయక్


మాల్ : గొల్లపల్లిలో మొక్క నాటుతున్న జడ్పీటీసీ కంకణాల ప్రవీణావెంకట్‌రెడ్డి


పీఏపల్లి : ఘనపురంలో మొక్క నాటుతున్న ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి


దేవరకొండ రూరల్ : తాటికోల్‌లలోఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీ


త్రిపురారం : గురుకులంలో మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## హాలియాలో హరితోత్సవ ర్యాలీ


హాలియాలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు

హాలియా,జూన్ 19: హరితోత్సవంలో భాగంగా స్థానిక మున్సిపాలిటీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వెంపటి పార్వతమ్మాశంకరయ్య మొక్కలు నాటారు. అనంతరం అలీనగర్ గ్రామంలో సాగర్‌ఎడమ కాల్వ కట్ట వెంట పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్‌నాయక్, వర్రా వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


తిరుమలగిరి(సాగర్) : మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఫారెస్ట్ అధికారులు

# హరిత తెలంగాణ ఘనత సీఎం కేసీఆర్‌దే

**• ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్**

నందికొండ, జూన్ 19 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమం వల్లే ఆకుపచ్చ తెలంగాణ సాధ్యమైందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నందికొండ మున్సిపాలిటీలో, అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్ ప్రాంతంలోని అర్బన్ పార్క్ సమ్మక్క సారక్క వ్యూ పాయింట్ వద్ద నిర్వహించిన హరితోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం హిల్‌కాలనీ రెడ్డి ఫంక్షన్‌హాల్లో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అమలు చేసిన హరితహారం కార్యక్రమంతో అటవీశాతం పెరుగడంతో పాటు అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం సాధ్యమైందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 13.44 లక్షల ఎకరాల్లో అడవులను పునరుద్ధరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన ప్రకృతి వనాలతో పచ్చదనం పెరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్న అనుషాశరత్‌రెడ్డి, ఫారెస్ట్ రెంజర్ రాఘువేంద్రరావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కర్న బ్రహ్మానందరెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జువ్వా వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పిడిగం నాగయ్య, రవినాయక్, కృష్ణయ్య, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు రమేశ్, మానస, ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నెల్లికల్లు వద్ద..

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని నెల్లికల్ అర్బన్‌పార్క్‌లో ఎమ్మెల్యే నోముల భగత్, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, తాసీల్దార్ పాండునాయక్, ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ, ఏఓ జానకిరాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

# గ్రామీణాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**• ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**

హాలియా, జూన్ 19 : గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అనుముల మండలం యాచారం గ్రామంలో ఆదివారం రాత్రి ఎమ్మెల్సీ నిధులు రూ. 5 లక్షలతో నిర్మించనున్న మట్టిరోడ్డు పనులను ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో 30 నుంచి 50 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలకు కొత్త శోభ వచ్చిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సుమతీపురుషోత్తం, సర్పంచ్ చెదురుపల్లి రాములు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు రవీందర్‌రెడ్డి, నరేందర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ ఇరిగి శ్రీను, వేముల కోటయ్య, వెంకన్న, నిమ్మల డాకాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, కిలారి శ్రీను, ఈదయ్య, జానయ్య, కరీం, పాషా పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

అడవిదేవులపల్లి, జూన్ 19: మండలంలోని ఉల్సాయిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం బంజారా మహిళ ఎన్‌జీఓ సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆనంద్, పరిమళ ఆధ్వర్యంలో పలకలు, నోటు పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లీలాకుమారి, శ్యాం, ఈసీ, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నోట్‌బుక్స్ అందిస్తున్న డాక్టర్ ఆనంద్